

గౌలిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్, ఏప్రిల్ 30 : రాష్ట్ర అభివృద్ధి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతోనే సాధ్యమని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని గౌలిగూడ మహంకాళి ఆలయం, సన్ని మెస్, నకాశ్ గల్లి, కొత్త బస్తీ, గ్రీన్ హోటల్, గౌలిగూడ రాంమందిర్ తదితర ప్రాంతాలలో ఆయన పాదయాత్ర చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. కోతలు లేని విద్యుత్ సరఫరా చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చీటికి మాటికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని అన్నారు. బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో 12 ఎంపీ స్థానాలు రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ఉద్యమకారులు ఆర్‌వీ మహేందర్‌కుమార్, శ్రీనివాస్‌యాదవ్, మెగ్యానాయక్, సురేశ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ప్రచారం

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 : బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపు ఖాయంని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముతా జయసింహా అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా మంగళవారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్ విక్టోరియ కేఫ్ లైన్, జవహర్‌నగర్ ప్రధాన రోడ్డు తదితల ప్రాంతాల్లో ప్రచారంచేశారు.గాంధీనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు రాకేశ్ నాయకులు, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, , ఎస్‌టీ ప్రేమ్, రవిశంకర్ గుప్తా పాల్గొన్నారు.

బాగ్‌లింగంపల్లిల్లో ..

రాంనగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షుడు మోజస్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలో ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో మున్నా నాయక్, గౌస్, సాబేర్, నందిని, సునీల్ తదితరులు పాల్గొన్నారు..

మెహిదీపట్నంలో..

బాద్ ఎంపీ అభ్యర్థి టి. పద్మారావు తరపున పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు జోరుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు సంజయ్, యూసుఫ్, ఇక్బాల్, సర్వర్, ప్రదీప్‌కుమార్ అగర్వాల్, శశి, చెన్నబత్ని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాచిగూడ: పేదల కోసం తొలి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు బబ్లూసింగ్ అన్నారు. కాచిగూడలోని మైనర్‌పట్టి, కుద్బిగూడ ప్రాంతాల్లో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరారు.

ముషీరాబాద్‌లో...

ముషీరాబాద్:సికింద్రాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం అడిక్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు విద్యానగర్‌లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంటులో తెలంగాణ వాణి వినిపించాలంటే బీఆర్ఎస్‌ను బలపర్చాలని పార్టీ నాయకులు కె.సురేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్ శ్రీను, రవయాదవ్, జెల్ల జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ముతా జయసింహ తదితరులు

మెహిదీపట్నం : లోక్‌సభ ఎన్నికలలో సికింద్రాబాద్ పార్లమెంట్‌స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా గెలిచి తీరుతుందని నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం నాంపల్లి నియోజకవర్గం రెడ్ హిల్స్, మల్లేపల్లి, అహ్మద్‌నగర్, విజయ్‌నగర్‌కాలనీ, మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్ డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ సికింద్రా



సత్యేంద్రనాథ్‌కు వాద్య ప్రవీణ పురస్కారం

సత్యేంద్రనాథ్‌కు పురస్కారాన్ని అందజేసిన సాహితీవేత్త వోలేటి పార్వతీశం

ముషీరాబాద్, ఏప్రిల్ 30: సుప్రసిరి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన లలితసంగీత విభావరి పలువురినీ విశేషంగా అలరించింది. ఆకాశవాణి గాయకులు వీకే దుర్గ, చంద్రతేజల ఆధ్వర్యంలో గాయనీగాయకులు ఆలపించిన మధురగీతాలు రజింప చేశాయి. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త వోలేటి పార్వతీశం ముఖ్య అతిథిగా పాల్గొని పి.సత్యేంద్రనాథ్‌కు వాద్య ప్రవీణ బిరుదును ప్రదానం చేసి సత్కరించగా లంకా లక్ష్మీనారాయణ, కలగా కృష్ణమోహన్, నిర్మల, సుప్రసిరి ఆర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి లావణ్య, శోభ, ఉషామోహన్‌రాజ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శన

శ్రీకూచిపూడి డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవాలను పురస్కరించుకొని పలువురు నృత్యకారిణుల పుదర్శన రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, ఐసీఏఎస్ చైర్మన్ డా.బి. రామచంద్రారావు, నృత్యోదయ కూచిపూడి డ్యాన్ అకాడమీ డైరెక్టర్ డా.ఆర్. ప్రసన్నరాణి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నృత్యకారిణుల కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రారంభించారు. నాట్యగురువులు, నిర్వాహకురాలు డా.విమల నీలం పాల్గొన్నారు. అనంతరం కళాకారులను సత్కరించారు. *– రవీంద్రభారతి,ఏప్రిల్ 30*

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

దోమలగూడ వినాయక్‌నగర్ బస్తీలో బీజేపీ ముషీరాబాద్ ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పరశురామ్ ఆధ్వర్యంలో మంగళవారం అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటా తిరిగి పంపిణీ చేశారు. నాయకులు ప్రేమ్‌కుమార్, ఈశ్వర్, కిషోశోర్, శివ తదితరులు పాల్గొన్నారు.
– కవాడిగూడ, ఏప్రిల్ 30

తెలంగాణ యాస, భాషను కాపాడుకునేందుకు కృషిచేయాలి

తెలంగాణ యాస, భాషను కళలను కాపాడుకునేందుకు కృషి చేయాలని తెలంగాణ టూరిజం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నేత ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. మంగళవారం కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పండుగ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కళాకారిణీలకు ఉగాది పండుగ పురస్కారాలను బహూకరించారు. పలువురు కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, జానపద కళలతో ప్రదర్శనలు నిర్వహించి వీక్షకులను ఆకట్టుకున్నారు. *–రవీంద్రభారతి,ఏప్రిల్ 30*

ఎంఐఎం ప్రచారం

మెహిదీపట్నం ఏప్రిల్ 30 : ప్రజలకు కష్టాలు వచ్చినపుడు వాటిని తీర్చేవారే అసలైన నాయకులు అని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్, గోల్కొండ, టోలిచౌకి డివిజన్‌లలో ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంఐఎం మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.

టోలిచౌకి ఎండీలైన్స్‌లో..: ప్రజలకు అందుబాటులో ఉండేవారినే లోక్‌సభ ఎన్నికలలో గెలిపించాలని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. టోలిచౌకి ఎండీలైన్స్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన మాజీ కార్పొరేటర్

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిలను గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. కొండా సురేఖ నివాసంలో కలిసి పార్లమెంట్ ఎన్నికల గురించి చర్చించారు. *– అబిడ్స్, ఏప్రిల్ 30*

జియాగూడలో గృహిణి అదృశ్యం

అనిత

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 30: మానసిక వ్యాధితో భాధపడుతున్న ఓ గృహిణి అదృశ్యమైన ఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళ వారం జరిగింది.ఎస్ఐ క్రిష్ణవేణి తెలిపిన వివరాల ప్రకారం.. షంసిర్జాన్, కాల్వగడ్డ, హనుమాన్ దేవాలయానికి చెందిన అనిత(40) మానసిక వికలాంగురాలు. కాగా ఈ నెల 26న జియాగూడలోని ఎస్‌డీఏ ప్యాలేస్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి తల్లి తన కూతురుతో కలిసి హాజరైంది. మధ్యాహ్నం 12.30 గంటలకు భోజనం చేసి అదృశ్యమైంది. అనంతరం అనిత కోసం ఎంత వెతికినా కనపడలేదు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

రాజ్‌నారాయణ్‌కు 3న సన్మానం

అబిడ్స్, ఏప్రిల్ 30: తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్‌ను అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ ప్రొఫెసర్ డేవిడ్ ఏ డైని సన్మానించనున్నారు. మే 3వ తేదీన ఆయనను సన్మానించనున్నట్లు ప్రొఫెసర్ డేవిడ్ ఏ డైని పేర్కొన్నారు.

జారిపడి కార్మికుడు మృతి

గోల్నాక, ఏప్రిల్ 30 :కార్మికుడు ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందిన ఘటన అంబర్‌పేట పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన ప్రకారం.. అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణంలో సెంట్రింగ్ పనులు చేస్తున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన ప్రబీర్ సర్కార్(22)మంగళవారం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. దీంతో తలకు తీవ్రగాయాలు కాగా వెంటనే దవాఖానకు తరలించారు. దీంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పదోతరగతిలో 4స్కూళ్లల్లో వందశాతం ఉత్తీర్ణత

- హిమాయత్‌నగర్ జోన్‌లో 85 శాతం..
- ఒకరికి 10 జీపీఏ, మరొకరికి 9.8, ఇంకొకరికి 9.7..
- ముషీరాబాద్ పరిధిలో 84%..

అంబర్‌పేట, ఏప్రిల్ 30 : అంబర్‌పేట, హిమాయత్‌నగర్ మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో 85 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఈ జోన్ పరిధిలో 13 పాఠశాలలు ఉండగా, నాలుగు పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇందులో జీజీహెచ్ఎస్ హైదర్‌గూడ, జీహెచ్ఎస్ ఆజాంపుర-2, జీజీహెచ్ఎస్ అంబర్‌పేట, జీహెచ్ఎస్ ఫర్ ది డెఫ్, మలక్‌పేట పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 13 పాఠశాలల్లో 533 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 454 మంది విద్యార్థులు పాసయ్యారు. వీరిలో జీహెచ్ఎస్ సెయింట్ పీటర్స్, హైదర్‌గూడలో చదువుతున్న బోనగిరి చరిత 10 జీపీఏ సాధించింది. అలాగే జీబీహెచ్ఎస్ సీపీఎల్ హిమాయత్‌నగర్(అంబర్‌పేట)లో చదువుతున్న డి.మణికుమార్ 9.8 జీపీఏ, రఫత్ ఉన్నీసాకు 9.7, మాల రాగిని కి 9.5, వడపల్లి ప్రేరణకు 9.5, జీపీఎలు వచ్చాయి. వీరే కాకుండా మరో పది మందికి 9 జీపీఏ పైన వచ్చాయి.

కాచిగూడలో...

కాచిగూడ, ఏప్రిల్ 30 : మంగళవారం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో కాచిగూడ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు అత్యధిక శాతం మార్కులు సాధించారు. గత సంవత్సరం 65 శాతం ఫలితాలు రాగా, ఈ సంవత్సరం 73 శాతం ఫలితాలు వచ్చాయి. కాచిగూడకు చెందిన లాల్ మహమూద్ 8.5, సుస్మితాసింగ్(ఇంగ్లిష్ మీడియం) 8.5 శాతంతో మొదటి స్థానంలో నిలిచారు. అంబర్‌పేటకు చెందిన జి. హాసినీ 8.3, పి.సాయి రాజా(ఇంగ్లిష్ మీడియం)8.3 శాతంతో రెండవ స్థానంలో నిలిచారు. కాచిగూడ తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన త్రిలోశ్(ఇంగ్లిష్ మీడియం)8.2 శాతంతో మూడవ స్థానంలో నిలిచాడు. గత సంవత్సరం కంటే ఈయేడు 8 శాతం ఉత్తీర్ణత శాతం పెరిగిందని కాచిగూడ ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం కె.విజయలక్ష్మి, టీచర్ ఎం. వెంకటరమణ తెలిపారు.

గోల్కొండ విద్యార్థినిల ప్రతిభ

మెహిదీపట్నం, ఏప్రిల్ 30:పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గోల్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థినులు సయీమా 9.8, అమీనా ముస్ఫిరా 9.0 మార్కులను సాధించారు. వీరిద్దరినీ గోల్కొండ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.ఎన్. అనూరాధ, ఇన్‌చార్జి ఎస్. సుబ్బారావు అభినందించారు.

ముషీరాబాద్ పరిధిలో 84శాతం ..

కవాడిగూడ, ఏప్రిల్ 30: ముషీరాబాద్ విద్యామండలి పరిధిలో మొత్తం 7 ప్రభుత్వ పాఠశాలల్లో 311 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా.. 260 మంది విద్యార్థుల ఉత్తీర్ణతతో 84 శాతాన్ని సాధించినట్లు ముషీరాబాద్ విద్యా మండలి డిప్యూటీ ఈఓ చిరంజీవి మంగళవారం తెలిపారు. ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలల మొత్తం 77మందికి 65 మంది పాస్‌కాగా 84.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. కవాడిగూడ ప్రభుత్వ పాఠశాలలో 61 మందికి గాను 46మంది ఉత్తీర్ణులు కాగా 46.75 శాతం, ఎంకే నగర్ ప్రభుత్వ పాఠశాలలో 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 10.77శాతం, జమిస్థాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో 25 మంది విద్యార్థులకు గాను 23.92శాతం, నల్లకుంట ప్రభుత్వ పాఠశాలలో 16 మందికి 16మంది ఉత్తీర్ణత సాధించి 100శాతం, జామ ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో 63మందికి గాను 55.87 ఉత్తీర్ణత సాధించారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 46 మంది విద్యార్థులకుగాను 45.98 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 30 : వేసవిలో స్వచ్ఛంద సంస్థలు చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉస్మానియా దవాఖాన ఏడీ నెహ్రూ అన్నారు. ఈ మేరకు మంగళవారం దవాఖాన ఆవరణలో బీఎంఎస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో చలి వేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథగా విచ్చేసిన ఆయన బీఎంఎస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి అనిల్‌కుమార్, సంఘాల నాయకులు ఎ.శివకుమార్ ప్రారంభించారు.

న్యాయవాద వృత్తి విలువలతో కూడినది

చిక్కడపల్లి, ఏప్రిల్ 30: న్యాయవాద వృత్తి విలువలతో కూడినదని డాక్టర్ అబేద్కర్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ డా.సరోజావివేక్ అన్నారు. బాగ్‌లింగంపల్లి డక్టాట్ అంబేద్కర్ న్యాయ కళాశాల 5వైడీసీ, 3వైడీసీ విద్యార్థులకు విడ్కోలు సభ నిర్వహించారు.డైరెక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్ సృజన, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓట్లు అడిగే అర్హత లేదు

అబిడ్స్, ఏప్రిల్ 30 : తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చకుండా బీజేపీ నాయకులు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారో సమాధానం చెప్పాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీశ్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి ఒక్క రూపాయి కేటాయించలేదని అన్నారు. ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

పెళ్లి పేరుతో మోసం.. యువకుడు అరెస్ట్

కాచిగూడ, ఏప్రిల్ 30: పెండ్లి చేసుకుంటానని ఓ బాలికకు మాయమాటలు చెప్పి, లొంగదీసుకొని ముఖం చాటేసిన ఓ యువకున్ని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ పి.లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నింబోలిఅడ్డాకు చెందిన రాంచందర్‌యాదవ్ అలియాస్ టిల్లూ(26)జీహెచ్ఎంసీలో డ్రైవర్. కొన్ని నెలల క్రితం నింబోలిఅడ్డా ప్రాంతానికి చెందిన 17 ఏండ్ల మైనర్‌తో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ కొన్ని నెలల పాటు తరుచుగా కలుసుకుని, అన్యోనంగా కొనసాగించారు. దీంతో ఆ యువతి పెండ్లి చేసుకోవాలని రాంచందర్‌యాదవ్‌ను నిలదీసినా పెండ్లి మాట ఎత్తకపోవడంతో మోసం పోయినట్లు గ్రహించిన యువతి కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న ఎస్సై మంగళవారం రాంచందర్‌యాదవ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా రాంచందర్‌యాదవ్‌కు అందమైన అమ్మాయిలను పరిచయం చేసుకుంటూ మాయమాటలు చెబుతూ బుట్టలో వేసికొని లొంగతీసుకోవడం అలవాటున్నట్లు తెలిసింది.

నాంపల్లిలో పీఓలు, ఏపీఓలకు శిక్షణ

మెహిదీపట్నం ఏప్రిల్ 30: లోక్‌సభ ఎన్నికల కోసం ఎన్నికల అధికారులు ముమ్మర చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా నాంపల్లి నియోజకవర్గానికి చెందిన పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, ఏఆర్ఓలు లావణ్య, జ్యోతి, నాగేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణపై పలు సూచనలను రిటర్నింగ్ అధికారి హేమంత్‌కేశవ్ పాటిల్ వివరించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి కృషి చేయాలని తెలిపారు.

దివ్యాంగులకు 5% రిజర్వేషన్ కల్పించాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 30: రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలకు డెవలప్‌మెంట్ సొసైటీ(డీఎస్‌డీ)జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ కోరారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే కమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో రాష్ట్రంలో 20లక్షలకు పైగా ఉన్న దివ్యాంగులకు అన్ని పార్టీలు అవకాశం ఇవ్వాలన్నారు.

నేడు పాతబస్తీలో అమిత్‌షా రోడ్‌షో

పాండుయాదవ్

అబిడ్స్, ఏప్రిల్ 30: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత తరపున పాతబస్తీలో బుధవారం కేంద్రహోంమంత్రి అమిత్‌షా నిర్వహించే రోడ్‌షోకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వి.పాండుయాదవ్ అన్నారు. బుధవారం సాయంత్రం లాల్‌దర్వాజ మహంకాళి దేవాలయం నుంచి అమిత్‌షా రోడ్‌షో ప్రారంభమై వెంకట్‌రావు స్కూల్, నెహ్రూ విగ్రహం